# గొల్ల సుద్దులు

సుద్దులు అనగా నీతి వాక్యాలు. ఆ నీతి వాక్యాలను పాటపాడుతూ నృత్య రూపంలో చెప్పేవే గొల్లసుద్దులు. పూర్వం బీరనీయుడనే రాజు ఓరుగల్లును పరిపాలించేవాడు. అతని పాలివారలైన నలమకల రాజు. ఎలమకల రాజులతో మద్దిమాను భూముల గురించి వచ్చిన తగాదాలో నలమకల రాజు మరియు ఎలమకల రాజుల సైన్యాన్ని "చిరుతకొంగారళి" అనే కత్తితో బీరనీయుడు చంపుతాడు. తర్వాత అర్ధశేషులైనవారు పారిపోతారు. ఆ రక్తపాతాన్ని చూసి బీరనీయుడు చలించిపోయి వేదాంత ధోరణి వచ్చి నలమకల రాజు, ఎలమకల రాజుల వంశోద్ధారకులను పిలచి భూములను ధారాదత్తం చేస్తాడు. కొంగవారు కత్తిని పైకి ఇసిరివేసి వద్దిమానుచెట్టు క్రింద పడుకుంటాడు. ఆ కత్తి కడుపులో దిగి చనిపోయే ముందు బీరనీయుడు మంచివాడు, బీరనీయుని యొక్క సమాధి కట్టించి 5 సంవత్సరములకొకసారి పండుగ చేసి ఆ పండుగ రోజున తన చరిత్రను గొల్ల సుద్దుల ద్వారా ప్రజలకు తెలియచేయమని ప్రపంచం ఉన్నంతకాలం చరిత్ర ఉండాలని చెప్పి చనిపోతాడు.




అప్పటి నుండి నలమకల, ఎలమకల రాజు వంశోద్ధారకులు కొంతమంది కళాకారులుగా మారి గొల్ల సుద్దులుగా చెప్పకుంటూ గ్రామాల వెంట తిరుగుతూ గడుపుతున్నారు. వీరందరూ యాదవకులస్థులు. తరతరాలుగా ఈ సుద్దులు వంశపారంపర్యంగా వస్తున్నారు. బృందంలో 8 మంది ఉంటారు. ఇందులో డప్పులు -2, తాళం-1, ఢక్క-1 ఉంటాయి. మిగతావారు సుద్దులు చెబుతూవుంటారు. ఈ గొల్లసుద్దులు తెలంగాణా జిల్లాలలో ఎక్కువగా ఉన్నారు. మెదక్ జిల్లాలో 25 బృందాలు ఉన్నాయి.

ఈ బృందాలను బయటవారు ప్రదర్శనలకు పిలుచుట తక్కువ. ప్రభుత్వ పరంగా ప్రదర్శనలవల్లే వీరు జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు (1) ఏయిడ్స్ (2) కుటుంబనియంత్రణ (3) మూఢ నమ్మకాలపై కథలు చెప్పచున్నారు.